# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

(పన్నెండవ సమావేశము : ముప్పది రెండవ రోజు)

బుధవారము, 6 సెప్టెంబరు, 1989

(సభ ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## సభా కార్యక్రమము

Sri D. K. Samarasimha Reddy (Gadwal) :— Mr. Speaker, Sir......

Mr. Speaker :— After question-hour I will hear everything.

Sri D. K. Samarasimha Reddy :— One thing, Sir, I am raising an issue with your permission.

Mr. Speaker :— After question-hour I will permit you.

Sri D. K. Samarasimha Reddy :— Sir, the point which I have been raising is.........

Mr. Speaker :— No, that could be done after question-hour.

Sri D. K. Samarasimha Reddy :— No, Sir. It is an issue which is going into the root of the matter. I am not raising any contraversy.

Mr. Speaker :— With all due consideration to your submissions...

Sri D. K. Samarasimha Reddy :— I have not made any submission, Sir. Kindly allow me to say. The point is this. Now, what is happening is the entire proceedings according to me are a nullity. We cannot be a party to nullity because the summoning of this House, we have not been served with a notice. Most of the members even to this minute have not been served with a notice. Even myself, I was served with a notice. only last night. Under the rules, you know Sir, the Assembly can be summoned by the Governor under Article 174 (1) and the Speaker has powers to summon the Assembly if the House is adjourned *SINE DIE*. I am not in a position to dispute Under rule 3. One rule has been clear that a mandatory provision is there.

Mr. Speaker :— Please read out the other rules and also rule 16.



J-107 F-1

Sri D. K. Samarasimha Reddy :— I have read it. I am coming to that. Let me make my submission because it is a matter going into the root of the issue.

Mr. Speaker :— Rule 16 says that the Speaker shall have the power to......I will put at nought all the issues. Why do you want to have a debate now ?

Sri D. K Samarasimha Reddy :— Rule 16 says - The Speaker shall have the power to adjourn the House when ever he deems necessary but he shall not exercise his power to adjourn the House *SINE DIE* without the consent of the House. That is not applicable now here.

"Provided that, when he adjourns the House for a particular time it shall not exceed a period of one week;" Late the proviso says "Provided further, that the Speaker may, if he thinks fit, call a sitting of the House before the date or time to which it has been adjourned or at any time after the House has been adjourned *SINE DIE* ordinarily after giving three days notice to the members." This three days notice has not been complied with. That is the mandatory provision. Added to this, you may see rule3 Even the Leader ofthe Opposition has not received the notice. Kindly look into...

Mr. Speaker :—If you say that you have not received the notice...

Sri D K. Samarasimha Reddy :—Not only myself, even the Leader of the Opposition has not received and most of the Members have not received.

(Interruption)

Mr. Speaker :—I am making it more clear. I have given four days time not three days time. The notification was issued on 2nd and for those who says it is not received, wide publicity was given through T. V. media and Radio and it is enough.

Sri D. K. Samarasimha Reddy :—In rule 3 what is it that is contemplated, Sir?

Mr. Speaker :—Anyway, I am giving a ruling. I find that the notification issued is perfectly in order and we will proceed with the matter.

Sri D. K. Samarasimha Reddy :— Sir, let me make my submission. After hearing me completely and after going through the relevant rules, if you rule out according to Law, we will certainly abide by the decision of the Speaker. With all respect to the Chair of the House. Kindly see rule 3.

Minister for Legislative Affairs (Sri C. Ananda Rao) :— I think, he is mistaken. Doing is different and serving is different.

Sri D. K. Samarasimha Reddy :— I am making my submission to the Hon. Speaker. I am on my legs.........

Sir, the rule 3 says : "The Secretary shall issue a notice informing each member of the summoning of the House by the Governor pecifing the time, date and place for the session of the House.". - That is not applicable because the Governor has not invoked powers under Article 174. Then there is the next limb, which says:"Provided that when a session is called at short notice or emergently, intimation shall be given to all members by announcement of the time, date and place of the session by publishing in the press as well as by issue of telegram." It is a mandatory provision. None of the members have received either telegrams or notices. Yesterday, you would have seen some of the Papers did not even carry a message saying that there is going to be a session How are we to know about it ? Last time it was adjourned. If it was a continuation of the earlier session, then what happened to the adjourned 304s, short notice questions and call attentions ? They should have figured to-day. There are so many other important issues now which have been burning problems in the entire State. What do we have? About the construction of choultries by T.T.D. For that purpose, should we come here ? The entire State is watching us, the State is in the grip of fear. The very 'bandobast' that has been arranged are indicative factors as to how the members have been subjected to while entering the House.

Mr. Speaker :— Mr.Reddy, you say that the summoning of the House is not in order and proper notice was not given and so on and so forth. Anything further, if you enlighten, I am prepared to hear. But if you say anything extraneous that will not go into the record because it is not a debate.

Sri D. K. Samarasimha Reddy :— With due respect to the Hon. Speaker, I have not made anything extraneous here. I humbly submit only in accordance with the rules. I have submitted that the rules have become a casualty here. Rules have not been followed. Rules have been violated. The summoning of this House is not in accordance with the Constitution. So, it goes to the very root of the matter. The entire sitting of the House is a nullity. I want a clear direction or a decision after discussion takes place. Let the Hon'ble Members also express their views.

Mr. Speaker :— After question hour, I will give you full opportunity. This House is meant for that. The only thing is that after question hour......

Sri D. K. Samara simha Reddy :— There has been a precedent in the House where in this House has put off the Question-hour. This House has waived the Question-hour. It has gone into discussion in the last sitting.

Mr. Speaker :— I am not giving a go by to the question-hour priority. If anything is relevant, you can say after the question hour. We will be highly obliged if you want to point out any mistake and I will accept it with grace.

Sri D. K Samarasimha Reddy :— I am not questioning the Chair. Has the Speaker summoned this House of his own volition or has it been summoned by somebody else? If that is so, what is the reason ; what is the advice that has been given ? The Legislature Minister atleast must come forward.

శ్రీ సి. నర్సిరెడ్డి (ముత్ఖల్) :— మనము అసెంబ్లీలో సమావేశమైనాము. క్వశ్చన్ అవర్ ముందు ఇటువంటి వాటికి అవకాశం లేదు.

(ఇంటరప్షన్)

క్వశ్చన్ అవర్ అయిన తరువాత చర్చించుకోవచ్చును కదా. ఇది న్యాయం కాదు. ఇది అసెంబ్లీ యొక్క పనిని స్థంభింప చేయుడమే అవుతుంది. తమరు ఒకసారి రూలింగు యిచ్చినారు. తమ రూలింగును పాటించాలి కదా.

11 8-40 Mr. Speaker :—I have heard you.

(ఇంటరప్షన్)

I will not allow.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—రూల్సు, నియమాలు ఏ విధంగా పాటించాలనే విషయంలో మేము ఒకరితో చెప్పించుకునే పద్ధతి లేదు. మాకు స్పష్టముగా అంతా తెలుసు.

శ్రీ సి. నర్సిరెడ్డి :—అధ్యక్షా, రూల్సు నియమాలు గురించి వారికేమీ నేను చెప్పదలచుకోలేదు........తమరికున్న అధికారాలు గురించి అడుగుతున్నాను.

Sri D. K. Samarasimha Reddy :—I am on my legs......

Sri C. Narsi Reddy :—I am on my legs......

Sri D. K. Samarasimha Reddy :—I am addressing the Hon'ble Chair I am on my legs. I am not going to yield.

Sri C. Ananda Rao :—Point of order. Under Rule 38 : "Unless the Speaker otherwise directs, the first hour of every sitting shall be available for the asking and answering of questions".

Mr. Speaker :—The rule provision is very clear and there is on ambiguity.

Sri D. K. Samarasimha Reddy :—Because the Hon'ble Minister for Legislative Affairs has read a rule, I will bring to your notice Sir, Rule 12 also. Rule 12 reads : "The Assembly shall sit on such days as the Speaker, having regard to the state of business of the Assembly may from time to time, direct." What is the business ? Who has decided the business of this House ? Has the Business Advisery Committee met earlier to discuss about the business of the House ?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) :—అధ్యక్షా, తమరికేమైనా డౌట్ ఉందా ?

మిస్టర్ స్పీకర్ :—చాలా క్లియరుగా ఉంది. We are proceeding with the business of the House.

Srt D. K. Samarasimha Reddy :—He has raised a very pertinent point.

Mr. Speaker :—Have you finished ?

Sri D. K. Samarasimha Reddy :—Not yet.

Mr. Speaker :—What elese you want to say ? Already you have taken ten minutes time without transacting any business. How many minutes more you require to stop the proceedings ?

Sri D. K. Samarasimha Reddy :—My submission is this much. Rules 3, 12 and 16 must be read together along with Art. 174 (1) of the Constitution When they are read together, the applicability of Art. 174 (1) does not arise here because of the reason that the House has not been prorogued. Speaker has exercised his power under the Rules of Procedure and conduct of Business of the House, summoning the House treating that the earlier sitting of the House is the continuity or this is the continuity of that – whatever it may be -- Under such circumstances, the mandatory provisions of Rule 3 are totally violated. Rule 16 also is not complied with. Under Rule 2 also the business has not been settled. Then. the business of the House is totally a nullity. In case it is the continuity of the earlier meeting, then whatever is adjourned at that time must become part of this business-- what-ever Short-notice questions.........

Mr Speaker :—Have you completed ? How much time you take ? Mr. Reddy you cannot take the indulgence of the Speaker.

శ్రీ పి. జనార్దన రెడ్డి (ఖైరతాబాద్) :—నాకు నోటీసు రాలేదు. తమరికి చెప్పుకుంటున్నాను.

Mr. Speaker :—Mr. Janardhan Reddy, don't shout. You address me properly. I am here to conduct the House. You are not the person. Whatever you want, you can submit to me humbly.

(Interuption from Sri P. Janardhan Reddy)

Mr. Speaker :—Sit down. Without my permission whatever Mr. Janardhan Reddy speaks will not go into the records.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—నేను యింకా కంప్లీటు చేయులేదు. నన్ను యింకా చెప్పనివ్వండి........

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :—ప్రయిమా ఫేసి గురించి డౌట్ పడితే వినండి........ లేకపోతే ఎట్లాగు ?

మిస్టర్ స్పీకరు :—నో

శ్రీ సి హెచ్ విద్యాసాగరరావు :—ప్రయిమా ఫేసి, డౌట్ అన్నప్పుడు ఎందుకు ఈ చర్చ........

(శ్రీ పి. జనార్ధనరెడ్డి లేచారు)

మిస్టర్ స్పీకరు :—ఏదీ నా పర్మిషను లేనిదే రికార్డ్సులోకి పోదు....

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—నాకు నోటీసు రాలేదని అంటే—మీరు నామీద కోపానికి వస్తున్నారు.

మిస్టర్ స్పీకరు :—మీరు అంటే నాకు చాలా రెస్పెక్ట్....

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— శాసన సభ్యులకు చట్టపరంగా కాన్స్టిట్యూషనుపైన ఉన్నటువంటి హక్కులను వయొలేట్ చేస్తూ—కించ పరచడం అనేది—Government or the Legislative Assembly staff cannot take it for a ride. They cannot just take it as a casual one. మేము పేపర్లలో చూసినది చెప్పుతున్నాను. టోటల్‌గా రూల్సు వయొలేట్ చేయడం జరిగింది... ....ఆ విధంగా మాకు అన్యాయం జరిగిందని తమరికో మనవిచేసుకుంటున్నాను.

Mr. Speaker :—I will give my Ruling. I am going to stop the question hour exactly at 9.30. అందరూ సహకరిస్తే........

శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి) :—అధ్యక్షా, తమరు రూల్సును హవర్ సస్పెండు చేశారా ?

మిస్టర్ స్పీకరు :— చేయలేదు.

శ్రీ పి. వెంకటపతి :— .... తమరు ఏదో ఒకటి చేయండి........

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :—అధ్యక్షా, గౌరవనీయులైన శ్రీ డి. కె. సమరసింహారెడ్డిగారు లేవదీసిన అభ్యంతరాన్ని విన్నాను. రూలు 2. 16 ప్రకారం రాజ్యాంగంలో ఉన్న పద్ధతి ప్రకారము శాసనసభా కార్య క్రమానుసారము కంటిన్యూనియస్ సిట్టింగ్ అనే నిబంధనకు అనుకూలంగా ఉంది. నోటీసు నాలుగు రోజులు ముందు మాత్రమే ఇష్యూ చేసినట్లు కనపడుతున్నది. ఏమేమి కార్యక్రమాలు తీసుకుంటున్నారో తెలుపలేదు. నోటీసులు వారికి అందలేదు అంటున్నారు. మూడు రోజులు వ్యవధిలో చాలా మంది సభ్యులకు పోస్టు ద్వారా పంపితే అవి అందకపోవడం సహజమే. చాలా మంది సభ్యులకు రేడియో ద్వారా, టెలివిజను ద్వారా వార్తలు వలన తెలిసి ఉంటుంది. ఆ సందర్భంగా కొరతలు ఉన్నాయి తప్ప—కార్యక్రమాలు ప్రకటించకపోవడం జరిగింది. నోటీసు అందకుండా ఉండడానికి ఆస్కారం ఉండనేది తమరికి తెలిసినదే. చట్టపరంగా చూసినప్పుడు — సభ్యుల హక్కుల ధిక్కరణగా తీసుకునేందుకు నాకు ఏమీ కనిపించడం లేదు యికముందు కొరతలు జరగకుండా దానికి సంజాయిషీ చెప్పుకుని యికముందు కార్యక్రమం జరపండి.

శ్రీ యమ్. రాఘవరెడ్డి (నక్రెకల్) :—నియమావళి ప్రకారం మూడు రోజుల ముందు నోటీసు యిచ్చారు. సభ్యులకు కొంతమందికి అందక పోవచ్చు—చాలామంది సభ్యులకు అందినవి. కానీ కార్యక్రమం సూచించబడ లేదు. కొరతను పూర్తి చేస్తూ సభను నడిపించవలసిందిగా కోరుతున్నాను.

Mr. Speaker :— I will verify. Do not think that I will give a go by to all those procedures. Whatever Members say, I will take it seriously.

శ్రీ మహమ్మద్ జానీ (గుంటూరు-1) :—నోటీసు అందలేదని తమరికి చెబుతున్నాము అధ్యక్షా.

శ్రీ సి. ఆనందరావు :—రూలు 38 ప్రకారం....

Sri P. Ramachandra Reddy (Sanga Reddy) :— Mr. Speaker, Sir... ...

Mr. Speaker :— I am not going to convert it as a debate.

Sri P. Ramachandra Reddy :— What Mr. Samarasimha Reddy has raised, two points arise out of it. One is, what is the reason for calling the House with such an urgency? Second, whether the notices are issued or delivered. It is an admitted fact that many of the Members have not received the Notices. Mr. Samarasimha Reddy raised a pertinant point. You kindly clarify, to our satisfaction that what was the hurry in calling for the meeting. While giving your ruling, kindly explain those two aspects.

Mr. Speaker :— It is unfortunate that on certain occasions, the question hour is dropped which I feel not conducive to the Parliamentary Practice because one hour is given for the questions and we have to transact it. Apart from this, Rule 3 does not apply because it applies only when the House is prorogued.—Because the Session is a continuous one—it is adjourned sine die. Under Rule 16, I have exercised my powers in summoning the House, not that somebody dictates me. Government desires that they want the Session, after examining the entire thing, giving three days' notice, the Session has been summoned.

I can understand that there seems to be some complaint of not receiving the notices. Here after I will see that such thing will not happen. That apart, wide publicity is given.

(Sri P. Janardhana Reddy Interruption)

Mr. Speaker :— When I am giving my ruling, you are interrupting me. Will it be charitable? Be charitable—I use the word charitable—be respectful to the Chair. when I say that I am giving my ruling, there cannot be any interruption. Is there any provision for a Member to interrupt me when I am giving my ruling? First day, I want to keep the House in a very happy mood. I find that the House is properly summoned.

(Sri P. Janardhan Reddy Interruption)

Mr. Speaker :— When I request you not to interrupt, you are interrupting me. Don't think that I am helpless. I am requesting you not to interrupt.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :— మాకు కమ్యూనికేషన్ రాలేదు. మీరు అసెంబ్లీని సమన్ చేయవలసినంత ఎమర్జెన్సీ ఏమి వచ్చింది? Why do you want to creat an impression that I do not have respect for you?

Mr. Speaker :— Why do you want to create an impression that I do not have respect for you? మీరు (శ్రీ జనార్ధన రెడ్డిగారిని ఉద్దేశిస్తూ) అంటే మాకు చాలా రెస్పెక్టు వుంది. ఎందుకు అట్లా మాట్లాడతారు?

You do not have respect for the Chair and that is very clear. And is against Parliamentary system. నేను చెప్పిన తరువాత మీకు ఎవరు అధికారం ఇచ్చారు ? రూల్స్ లేకుండా ఈ హౌసును ఇష్టం వచ్చినట్లు వాడుకోవడం సాంప్రదాయం కాదు. It is the prerogative right of the Assembly to have its Sessions and Government has a prerogative right in the desirability of having a date for sessions. There is nothing wrong in it. The Government is entitled to ask for a Session and the Speaker consequently does it. So, in these matters there is no hanky panky and no emergency has arisen. In the normal course it is three days which is sufficient. It is within my right. I can even call for a meeting in one day. Here, I have complied with the provisions of the rules. I cannot allow anything further. Anything said will not go into the proceedings. I will proceed with the question hour.

Sri D. K. Samarasimha Reddy :—Sir, I am not questioning the ruling. I have great respect for the Chair. I will definitely abide by the ruling given by the Chair. But I want to make a submission I am making a submission with the permission of the Chair.

Mr. Speaker :— Then, it will not go into the record.

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి :— మీరు ఇచ్చిన రూలింగ్ లో ప్రభుత్వం యొక్క ప్రిరాగేటివ్ టు సమన్ ది హౌస్.... ..

Mr. Speaker :— I have used the word desirability. It is not summoning.

Sri D. K. Samarasimha Reddy :— I am not questioning about the desirability. Whatever has gone on record, I will now take it as desirability. మీకున్న అధికారంలో, మీరు హౌస్‌ను సమన్ చేయుడంలో నేను క్వశ్చన్ చేయుడం లేదు. తమరు రూలింగు ఇస్తూ ఏమి చెప్పారంటే "I was requested to summon this House." అని తమరు చెప్పారు కావాలంటే టేప్ తెప్పించండి.

Mr. Speaker :— No, no. I have not said that. I was very careful. I have said desirability. Desirability and request go together.

Sri D. K. Samarasimha Reddy :— All right, we take it that they are synonyms. But what led them to have that desirability ప్రభుత్వము క్యాబినెట్ మీటింగును ఏర్పాటుచేసి, ప్రభుత్వము డెసిషన్ తీసికొని, తమరికి డిసయిరబిలిటీ ఆఫ్ సమనింగ్ — the Legislative Minister is under obligation to explain this House under rule 297.

Mr. Speaker :— You are not supposed to question the desirability or the purpose for which the Government has requested. You are not supposed to raise this question nor will I be able to answer that.

(ఇంటరప్షన్)

(The Minister for Law was reading the answer to Question No. 1

(ఇంటరప్షన్)

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) :— అధ్యక్షా! ఇప్పటిదాకా ఎప్పుడూ కోపరేట్ చేస్తూ వున్నాము. నేను ఇపుడు చెప్పేది కాంట్రావర్సీ ఏమీ కాదు. పార్టీ ఛీఫ్ విప్‌గా నాకు అసెంబ్లీ హాలులోకి వచ్చేవరకు కూడా నోటీసు అందలేదు.

(ఇంటరప్షన్)

Mr. Speaker :— It will not go on record.

శ్రీ కె. బాపిరాజు :— మీరు ఏదో చెప్పారు. రికార్డులోకి పోకూడదని అన్నారు. ఇలాంటివి రికార్డులోకి పోకపోవడం దేశానికి మంచిది. పార్టీ చీఫ్‌విప్‌గా కనీసం నాకు నోటీసు ముందే వచ్చివుంటే, మిగతా మా పార్టీ సభ్యులకు చెప్పి వుండేవాణ్ణి. అది రాలేదు. అయినా తమరు రేడియోలో, టి.వి.లో చెప్పామని అన్నారు. నేను చెప్పేది కాంట్రావర్సియల్ కాదు. దయచేసి నేను చెప్పేది వినండి, ఓర్పుతో; మేము 4½ సంవత్సరాలు ఓర్పు వహించాము.

(ఇంటరప్షన్)

మేము పేపరును గౌరవించాము. మీరిచ్చిన ఉత్తరంలో పత్రికలు వాస్తవాలను ప్రింట్ చేస్తున్నాయని మేము అసెంబ్లీకి రావడం జరిగింది. దయచేసి భవిష్యత్తులో గాని రూలింగ్ ఇచ్చేటప్పుడు పత్రికలతోపాటు, దానికంటే ముందు మాకు నోటీసు వస్తుందని తమరు హామీ ఇస్తే బాగుంటుంది.

Mr. Speaker :— I assure you.

Sri K. Bapi Raju :— Thank you. ఇందాకా మీరు రూలింగ్ ఇస్తున్నప్పుడు ఏమన్నారంటే, నా అపీల్‌ను రికార్డులోకి వెళ్ళదని అన్నారు. అంతేకాకుండా, "జనార్ధన రెడ్డిగారు అంటే మాకు రెస్పెక్ట్ వుంది," 'మా స్పీకర (ఛైయిర్) వారికి రెస్పెక్ట్ లేదు' అని అన్నారు. ఆ విధంగా మీరు అన్నది, నేను అపీలు చేసింది రెండూ రికార్డుల నుండి తొలగించండి.

## ప్రశ్నలు-వ్రాతపూర్వక సమాధానములు

## కృష్ణా-గోదావరి బేసిన్‌లో చమురు మరియు గ్యాస్‌ల త్రవ్వకాలకు లీజులు

1—

*11081 —(జి)— సర్వశ్రీ ఎ. వెంకట సత్యనారాయణ (పాలకొల్లు) యం. కాశిరెడ్డి (కనిగిరి), వి. రాంభూపాల్ చౌదరి (కర్నూలు) :— ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) కృష్ణా-గోదావరి బేసిన్‌లో చమురు, గ్యాస్‌ల త్రవ్వకముల కై ఇంతవరకు ఎన్ని కౌలుకు ఇయ్యబడినవి ; ఏ ఏ ప్రదేశాల్లో త్రవ్వకపు పనులు చేపట్టబడినవి; ఎచ్చటెచ్చట ఉత్పత్తి ప్రారంభించబడింది;

(ఆ) ఉత్పత్తికి పనికిరానట్టి లీజుకివ్వబడిన ప్రదేశాలు రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి అప్పగించబడినవా; లేనిచో, అందుకు కారణాలేవి?

ముఖ్యమంత్రి తరఫున (శ్రీ సి. ఆనందరావు) :— (అ) i. ఇప్పటివరకు కృష్ణా-గోదావరి జిల్లాలకు సంబంధించి పెట్రోలియం అన్వేషణకు రెండు లైసెన్సులు, కృష్ణా-గోదావరి బేసిన్‌లోని నర్సాపూర్, రాజోలు, కైకలూరు ప్రాంతాలలో 3 మైనింగు లీజులు మంజూరు చేయడం జరిగింది.

ii. ఈ క్రింది జోన్లలో డ్రిల్లింగు పనులను నిర్వహించడం జరిగింది.

1. తాటిపాక - పసర్లపూడి
2. రాజోలు - నర్సాపూర్
3. కాజ - కైకలూరు

iii. ఈ క్రింది ప్రాంతాలలో ఉత్పత్తి ప్రారంభించడం జరిగింది.

(ఎ) కైకలూరు ప్రాంతం నుండి చమురు

(బి) నర్సాపూర్, రాజోలు, తాటిపాక ప్రాంతాల నుండి సహజ వాయువు.

(ఆ) లేదండి. కృష్ణా-గోదావరి బేసిన్ అంతటిలో సవివరమైన పరిశీలన, పరిశోధన పనులు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ పరిస్థితిలో ఉత్పత్తికి పనికిరాని ప్రాంతాన్ని గుర్తించడం సాధ్యం కాదు.

ఉ॥ 9-00 శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :— స్పీకర్ సర్, కృష్ణా - గోదావరి బేసిన్‌కు సంబంధించి, ముఖ్యంగా నా ప్రశ్న ఏమిటంటే, అక్కడ ఉత్పత్తి అవుతున్న గ్యాస్ ఎంత ? ఎంత పవర్ ఉత్పత్తి చేసుకుంటున్నారు ? అంతేకాకుండా, గ్యాస్ బేస్డ్ ద్వారా ఏఏ ఇండస్ట్రీస్‌ను మీరు ప్రోత్సహిస్తున్నారో ముఖ్యమంత్రిగారు వివరించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ సి. ఆనందరావు :— దాని ద్వారా పవర్ ఎంత ఉత్పత్తి చేస్తున్నదనేది లేదు. ఈ ప్రశ్న ఈ విధంగా ఉన్నది :

"the number of leases given so far for drilling oil and gas in the Krishna - Godavari Basin together with the places where drilling has been carried out and the places where production has been started ; and

whether the leased sites which were found unproductive have been handed back to the State Government; and if not the reasons therefor ?"

Mr. Speaker :— In fact, you did not ask the question. The matter under rule 304 is in your name and so your name has been added.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :— స్పెసిఫిక్ క్వశ్చన్ నేను ఇచ్చాను. ఇది చాలా ముఖ్యమైనది. మనకు పవర్ కొరతగా ఉన్న ఈ పరిస్థితుల్లో గ్యాస్ ద్వారా మనం ఎన్ని మెగావాట్ల పవర్‌ను జనరేట్ చేయదలచుకున్నాము,

అంతేకాకుండా, ఇండస్ట్రియల్ సెక్టారులో గ్యాస్ జేస్డ్ ద్వారా ఏ ఏ ఇండస్ట్రీస్‌ను ప్రోత్సహిస్తున్నారు? ఇదివరకే ప్రోత్సాహించబడినవి ఎన్ని? గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు) :— అధ్యక్షా! 33 మె. వా. మూడు యూనిట్లను మాత్రమే కేంద్రప్రభుత్వం క్లియర్ చేశారు. పరిశ్రమలకు గ్యాస్ ఇచ్చే విషయంలో ఫెర్టిలైజర్స్‌కు ప్రాధాన్యతనివ్వడం జరిగింది. ఎస్. టి. పి. సి. ద్వారా ఉత్పత్తి చేసినట్లయితే మరి కొంత భాగం వస్తుంది. కాని కొరత తీరాలంటే, పూర్తిగా ఆ విధానాన్ని వాడుకోవాలని చెప్పడం జరిగింది. పరిశ్రమల విషయంలో - వ్యవసాయానికి సంబంధించి ఎరువుల ఫ్యాక్టరీలకు ఇవ్వాలని ఇదివరకే నిర్ణయం చేయడం జరిగింది. నాగార్జున ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ, గోదావరి ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీలను అల్‌రెడీ ఎంకరేజ్ చేయడం జరిగింది. Those industries have committed to supply. Those are the details.

శ్రీ ఎం. కాశిరెడ్డి :— అధ్యక్షా! కృష్ణా, గోదావరి బేసిన్‌లో గ్యాస్ లభ్యమవుతున్నమాట వాస్తవం. అలాంటప్పుడు, మద్రాసులో కార్యాలయాన్ని పెట్టి చేయడం చాలా విచారకరం. ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయ కార్యాలయాన్ని పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ఏమైనా ప్రతిపాదనలు పంపించిందా?

శ్రీ ఎన్. టి. రామారావు :— ఇప్పటికే జవాబు చెప్పాను. గౌరవనీయ సభ్యులు చెప్పినట్లు, కాకినాడకు తరలించవలసిందని కోరడం జరిగింది. గౌరవనీయులు, యూనియన్ మినిష్టరు, శ్రీ శివశంకర్‌గారిని ఈ కార్యాలయాన్ని తరలించాలని పర్సనల్‌గా కోరడం జరిగింది. కాని, కార్యాచరణ జరుగలేదు. నానుమాత్రంగా, రాజమండ్రిలో - ఓ.ఎన్.జి.సి. కార్యాలయానికి సంబంధించింది పని చేస్తున్నది. కాకినాడలో ముఖ్యమైన పరిశ్రమలు స్థాపించబడ్డాయి కాబట్టి అక్కడే కార్యాలయం ఉంటే బాగుంటుందని కోరడం జరిగింది.

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం):—ఇప్పుడు, ప్రైవేటు లాండ్సులో ఎక్కడ అయితే ఆయిల్ గ్యాస్ పడుతుందో, ఓ.ఎన్.జి.సి. దీన్ని తీసుకుంటుందో ఈ తీసుకున్న లాండ్సులో ఎక్కడయితే గ్యాస్ గాని ఆయిల్ గాని ఉత్పత్తి కావడం లేదో ఆ భూములను తిరిగి ఏ రైతు దగ్గర తీసుకున్నారో ఆ రైతుకు తిరిగి ఇస్తున్నారా? దీనిపై ప్రభుత్వముయొక్క పాలసీ ఏమిటి? కాకినాడలో 800 మె. వా. ఉత్పత్తి చేసేటటువంటి పవర్ ప్లాంటును పెడతామని ఆ మధ్య పేపర్లో వచ్చింది. అది అవకాశం ఉందా? అయితే ఎప్పుడు దాని పని ప్రారంభించడానికి అవకాశం ఉంది?

శ్రీ సి. ఆనందరావు :— ఓ.ఎన్.జి.సి.కి అవసరమనుకున్న లాండును, లాండు ఎక్విజిషన్ ప్రొసీడింగ్స్‌ద్వారా ప్రభుత్వం వారికి కాంపెన్‌సేషన్ ఇచ్చి

తీసుకోవడం జరుగుతున్నది. తీసుకున్న భూమి వారికి అవసరం లేదని ఇంత వరకు నిర్ధారణ చేసి వారు ఏమీ చెప్పలేదు. ఇంకా అన్వేషణ పూర్తి కాలేదు కాబట్టి, ఆ నిర్ధారణకు రాలేదు. తరువాత. గ్యాస్ దేనికి వాడబడుతుంది అనే దానికి, కొన్ని కంపెనీలు ఇదివరకే అప్లికేషన్స్ ఇచ్చి, ఎగ్రిమెంటు చేసుకున్నాయి. వాటిలో మెసర్స్ డెల్టా పేపర్ మిల్స్, మెసర్స్ ఆంధ్రా షుగర్ లిమిటెడ్ (తణుకు), మెసర్స్ ఎ. పి. పెగాస్ లిమిటెడ్ (పాలకొల్లు). గౌతమ్ ప్రైవేట్ లిమిటెడ్, కోస్టల్ ఎగ్రో కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఆంధ్రా షుగర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (గుంటూరు) వీరు గ్యాసు గురించి అప్లయి చేయడం జరిగింది.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :— ఇది ఏటాకు సంబంధించిన క్వశ్చన్. సెషన్ ఎడ్జర్న్ కాకముందే దీనికి సంబంధించి ఒక కాంప్రిహెన్సివ్ రిపోర్టు హౌసులో పెట్టితే బాగుంటుంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్లాను చేయవలసి ఉంటుంది. గ్యాస్ వెలికితీస్తున్నాము. ఇండస్ట్రీస్ రెడీ లేకుండా ఉంటే గ్యాస్ వేస్టు అవుతుంది. కాబట్టి, కాంప్రిహెన్సివ్ రిపోర్టుతో పాటు, పర్‌స్పెక్టివ్ ప్లాన్ కూడా ఇస్తే బాగుంటుంది. గౌరవనీయులు ముఖ్యమంత్రిగారు ఇస్తారా అని కోరుతున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :— ఇదివరకే దీని విషయంలో శ్రీ ఖాన ప్రసాద్‌గారితో ఒక కమీషను వేయడం జరిగింది. ఒక క్రమ శిక్షణా విధానాన్ని, నిర్దిష్టమైన పద్ధతులను మనం తెలుసుకుంటే బాగుంటుందని వారిని కోరడం జరిగింది. వారు రిపోర్టు ఇచ్చారు. ఆ రిపోర్టును హౌసు ముందు ఉంచుకుంటే నాకు అభ్యంతరం లేదు. తప్పకుండా హౌసు ముందు ఉంచుతాను.

Mr. Speaker :— Question No. 2 (* 10897) is postponed at the request of the Minister. The reply has not been received by the Minister and it will be posted in this Session only.

## అదిలాబాద్ జిల్లా, బాసరాలోని దేవాలయమును సందర్శించు యాత్రికులకు సౌకర్యములు

3—

*11064-(బి)-శ్రీ ఎస్. వేణుగోపాలాచారి (నిర్మల్) :— దేవాదాయ శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) దేశంలోని అన్ని రాష్ట్రాలనుండి అదిలాబాద్ జిల్లా, బాసరాలోని సరస్వతీ దేవాలయానికి వచ్చే యాత్రీకులకు వసతి, రోడ్లు, నీరు మొదలగు కనీస సౌకర్యాలు లేవనే విషయం వాస్తవమేనా ;

(ఆ) తిరుపతి-తిరుమల దేవస్థానంవారు బాసరాలో సత్రములు, అతిథి గృహములు, కల్యాణమండపములను నిర్మించుటకు యోచిస్తున్నారా;

(ఇ) అయినచో, ఆ పనులను ప్రారంభించి, 1983సంవత్సరాంతముకు పూర్తి చేసెదరా ?

దేవాదాయశాఖమంత్రి (శ్రీ కె. అప్పలనాయుడు) :— (అ) కనీస సౌకర్యములు వున్నవండి. మెరుగుపర్చవలసిన అవసరం కూడా ఉందండి.

(ఆ) మరియు (ఇ) :— తిరుమల తిరుపతి దేవస్థానమువారు ఇదివరకే నాలుగు గదులు విశ్రాంతి గృహము, పది గదుల ధర్మశాల నిర్మించియున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానము వారిచే కళ్యాణ మండప నిర్మాణ ప్రతిపాదన పరిశీలనలో వున్నది.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని) :— మంత్రివర్యులు కనీస సౌకర్యాలు చేయవలసి వుందన్నారు. అక్కడ ఉన్న కోనేరుగాని, బాసరకు వెళ్ళే రోడ్డు గాని, ఏ విధమైన మరమ్మత్తు చేసిన రికార్డు లేదు. అది ఎంతకాలంలో కంప్లీట్ చేస్తారు ? తిరుపతి దేవస్థానం వారు కట్టే సత్రాల గురించి చెప్పారు. కాని, రోడ్లు అసలు పోయేటట్లుగా కూడా లేవు. కనుక ఎంత కాలంలో పూర్తి చేస్తారు ? కోనేరు నీటిలో స్నానం చేసి గుళ్ళోకి పోయే ఆనవాయితీ ఉంది. ఆ నీరు స్వచ్ఛంగా కోనేరు నీరును నింపడానికి ప్రయత్నం చేస్తారా ? ఆ లోటును పూర్తి చేస్తారా ?

శ్రీ కె. అప్పలనాయుడు :— అధ్యక్షా! జ్ఞాన సరస్వతీ దేవాలయం రాష్ట్రంలోని ముఖ్యమైన దేవాలయాలలో ఒకటి. ఈ దేవాలయం విషయంలో చాలా శ్రద్ధతో పనిచేయడం జరుగుతుంది. ముఖ్యంగా ఈ యొక్క రోడ్లను గురించి కూడా మొన్ననే కమీషనర్‌గారు, కలెక్టర్‌గారికి, జిల్లా పరిషత్ వారికి లేఖలు వ్రాయడం జరిగింది. వారు సరియగు చర్యలు తీసుకోవడానికి యిష్టపడ్డారు. అంతే కాకుండా యాత్రికులకు వసతికొరకు గదులు, నీటిసరఫరా చేయడం జరుగుతుంది. నాలుగు బోరు బావులను ఏర్పాటు చేయడం జరుగుతుంది. సాధ్యమైనంతవరకు కోనేరులో మంచినీరు వుండే విధంగా చేయుడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను. ఉ॥ 9.10

శ్రీ పి. శ్రీరాములు (సర్ధన్నపేట) :— అధ్యక్షా! వెనుకబడిన జిల్లా అయిన ఈ జిల్లాలో, రోడ్ల విషయంలో యుద్ధ ప్రాతిపదికమీద చర్యలను తీసుకుంటున్నామని చెప్పారు. కాని మరో వైపు ప్రయత్నం చేస్తాము అని చెబుతున్నారు. కాని రోడ్లు మాత్రం పూర్తి కాకపోవడాన్ని నేను శోచనీయంగా భావిస్తున్నాను. ఈ యొక్క దేవస్థానంలో నీటికొరకు వేసిన నాలుగు బోర్లు సరిగా పనిచేయడం లేదనే విషయంలో నాకు సమాచారం అందింది. నీటి విషయమే కాకుండా, యాత్రికులకు వసతి కూడా సరిగా వుండడం లేదనే విషయం మంత్రిగారికి కూడా తెలుసు. తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా అతిధి గృహాలను చేబడతానని చెబుతున్నారు. వాటిని ఎప్పుడు ప్రారంభిస్తారు? ఎప్పుడు పూర్తి చేస్తారు ? స్పెసిఫిక్‌గా చెబుతారా ?

శ్రీ కె. అప్పలనాయుడు :— మొదటి విషయం, జిల్లా పరిషత్ వారికి వ్రాయడం జరిగింది. వారు చర్యలు తీసుకుంటున్నారు. రెండవది,

వేములవాడ దేవస్థానం నుండి పది గదులతో కూడిన సత్రం కట్టడానికి ప్రయత్నం జరుగుతున్నది. దాన్ని కూడా త్వరలో పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి) :— అధ్యక్షా! నిజామాబాదు నుండి బాసర పోయే రోడ్డు వంతెన నిర్మాణానికి పూనుకున్నామని చెప్పారు. అది పూర్తి అయితే 80 కిలోమీటర్ల దూరం తగ్గిపోయే అవకాశం వుంది. దాన్ని ఎప్పుడు పూర్తి చేస్తారు ?

శ్రీ కె. అప్పలనాయుడు :— కలెక్టర్‌గారికి, జిల్లా పరిషత్‌వారికి లేఖలు వ్రాసినాము. వారు యాక్షన్ తీసుకుంటారు.

## ఆకుపచ్చ కార్డుగలవారికి ఆహారపు ఛార్జీలు

4—

*11150- శ్రీ ఏ. రాంభూపాల్ చౌదరి:— ఆరోగ్య వైద్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) ప్రభుత్వ ఆసుపత్రులలో చేర్చుకొనబడిన ఆకుపచ్చ కార్డుగల వారికి రోజుకు ఆహార ఛార్జీలు ఎంత యిస్తున్నారు ;

(ఆ) ఆ డబ్బుతో పౌష్టిక ఆహారాన్ని సరఫరాచేయుటకు వీలవుతుందా;

(ఇ) లేనిచో, ఆకుపచ్చ కార్డు గలవారికి ఆహారపు ఛార్జీలను హెచ్చించుటకు ఏదేని ప్రతిపాదన కలదా ?

వైద్య, ఆరోగ్యశాఖమంత్రి (డా॥ పి. సుబ్బారయ్య) :— (అ) వివిధ ఆసుపత్రులలో ఉచిత ఆహారం పొందటానికి అర్హులైన రోగులకు చెల్లించే ఆహార ఛార్జీలు ఈ క్రింది విధంగా వున్నాయి.

| | |
|---|---|
| బోధనా ఆసుపత్రులు | రూ. 5-00 |
| నగర ఆసుపత్రులను కలుపుకొని ప్రధాన కార్యసాధన ఆసుపత్రులు | 5-00 |
| తాలూకా ఆసుపత్రులు | 4-50 |
| స్థాయి పెంచిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు | 4-50 |
| టి.బి. ఆసుపత్రులు | 7-00 |
| మానసిక రోగుల ఆసుపత్రులు | 7-00 |

(ఆ) సూపరింటెండెంట్లు, విధి నిర్వహణలో వున్న ఇతర వైద్య, సర్జికలు అధికార్ల వివేచనపై ఆసుపత్రులలో ఇన్ పేషంట్లుగావున్న ఆకుపచ్చ కార్డు దార్లు, ఇతర పేద రోగులు ఉచిత ఆహార ఛార్జీలు పొందటానికి అర్హులు.

(ఇ) ప్రస్తుతం వున్న రేట్లు 1-1-84 నుండి అమలులో వున్నాయి. ఈ ఛార్జీలను సవరించవలసిన అవసరాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం

జరిగింది. ఆసుపత్రిలలోని వివిధ వర్గాల వారికి రోజు ఒక్కింటికి చెల్లించే ఆహార ఛార్జీలను సవరించే విషయాన్ని ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తున్నది.

శ్రీ ఆర్. చెంగారెడ్డి (నగరి) :— అధ్యక్షా! మంత్రుల పోర్టు ఫోలియోస్ మార్చినట్లుగా పేపర్లలో వచ్చింది.

Mr. Speaker :— The Governor would issue the notification. Unless the Governor issues the notification nothing will be taken cognizance of.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :— అయితే పత్రికల్లో వచ్చిన వార్తలు తప్పా?

Mr. Speaker :— I don't go by the news papers. I will go by the notification. I have permitted the Minister. Please proceed.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :— ఇది అన్యాయం సర్. ఒక విషయంలో న్యూస్ పేపర్ కరెక్టు అనడం, మరో విషయంలో కాదనడం, చాలా అన్యాయం.

Mr. Speaker :— My contention is, when the Governor issues the notification then only it is possible.

(Interruptions)

Sri N. T. Rama Rao :— It is a collective responsibility.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :— అధ్యక్షా! మెడికల్ డిపార్టుమెంట్ వారు గ్రీన్ కార్డ్ హోల్డర్స్‌కు మాత్రమే ఆహారం సప్లయ్ చేయాలని సర్క్యులర్ యిచ్చిన విషయం వాస్తవమా? అంతే కాకుండా ఇప్పుడున్నటువంటి బోధనా ఆసుపత్రులలో రూ. 5 యిస్తున్నట్లుగా చెప్పారు. అందులోనే బ్రేక్‌ఫాస్టు, లంచ్, డిన్నర్, ఏది ఏ విధంగా సమర్ధనీయం? ప్రభుత్వం ఈ విషయం తీవ్రంగా ఆలోచించిందా? ముఖ్యంగా మంత్రిగారు క్లారిఫై చేయవలసింది ఏమంటే, గ్రీన్ కార్డ్ హోల్డర్స్‌కు మాత్రమే ఆహారం సప్లయ్ చేయవలసిందిగా ప్రభుత్వం సర్క్యులర్ పంపిన మాట వాస్తవమా, కాదా అనేది.

డాక్టర్ పి. సుబ్బయ్య :— అధ్యక్షా! గ్రీన్ కార్డ్ హోల్డర్స్‌కు మాత్రమే కాకుండా, అక్కడున్నటువంటి సూపరింటెండెంట్, మరియు విధి నిర్వహణలో వున్న ఇతర వైద్య అధికారుల అంచనాపై ఇతర పేద రోగులకు కూడా ఉచిత ఆహార ఛార్జెస్ యివ్వవచ్చు. అదే విధంగా ఆహార ఛార్జెస్ యిప్పుడు వున్న పరిస్థితుల్లో చాలవని అనేక రిప్రజెంటేషన్స్ కూడా వచ్చాయి. దాని విషయంలో ఒక సబ్ కమిటీని ఫార్మ్ చేయగా, వారు రికమండేషన్స్ యిచ్చారు. అంతే కాకుండా ఆసుపత్రులలోని వర్కింగ్ కండిషన్స్, యింప్రూవ్‌మెంట్స్ గురించి సజెషన్స్ చేయడం కొరకు ఒక సభా కమిటీని కూడా వేయడం జరిగింది. వారి రిపోర్టు కూడా వచ్చిన తరువాత ప్రభుత్వం పరిశీలించి తగు చర్యలు తీసుకుంటుంది.

శ్రీ మహమ్మద్ జానీ :— అధ్యక్షా! సబ్ కమిటీ ఏమిటి, వారి రిపోర్టు ఏమిటి? హౌస్ కమిటీలో నేను కూడా సభ్యుడిని. ఇంకా యిన్వెస్టిగేషన్ స్టేజ్‌లో వుంది. రాష్ట్రంలో వున్న వివిధ ఆసుపత్రులను మేము యింకా చూడవలసి వుంది. రిపోర్టు ఎప్పుడో యిస్తాము. మీరు చెప్పిన సబ్ కమిటీ ఏమిటి? దాని రిపోర్టు ఏమిటి? రెండవ విషయం—ఆకుపచ్చ కార్డుల వారికి నిజాం యిన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో, డబ్బు పే చేయవలసిన అవసరం లేకుండా అనవసర నదుపాయాలను కలుగజేస్తున్నారా? అనేక కంప్లయింట్స్ వస్తున్నాయి. గ్రీన్ కార్డు హోల్డర్స్ నుండి కూడా డబ్బు వసూలు చేస్తున్నట్లుగా అనేక కంప్లయింట్స్ వస్తున్నాయి. నిజాం ఆర్థోపెడిక్ ఆసుపత్రిలో, గ్రీన్ కార్డు హోల్డర్స్‌కు ఎంత సీరియస్ జబ్బు అయినా ఉచితంగా నయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందా?

డాక్టర్ పి. సుబ్బయ్య :— నిజాం హస్పిటల్ గురించి వేరే ప్రశ్న వేస్తే వివరంగా సమాధానం చెబుతాము. సరోజినీ దేవి హాస్పిటల్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో ఒక సబ్ కమిటీని వేయడం జరిగింది. ఆ కమిటీ వారు ఇచ్చిన రిపోర్టులో మామూలు పేషెంట్సుకు రూ. 10, టిబి మరియు మెంటల్ డిసీజెస్ వున్న వారికి '5 ఇవ్వవలసిందిగా రికమెండ్ చేయడం జరిగింది. దాన్ని దృష్టిలో పెట్టుకొని, ఇప్పుడున్న హౌస్ కమిటీ రికమెండేషన్స్ కూడా వచ్చిన తరువాత, వాటిని కూడా పరిశీలించి తగు చర్యలు తీసుకోగలమని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ :— అధ్యక్షా! నిజాం ఆసుపత్రిలో ఆకుపచ్చ కార్డుల వారి విషయం, రిలవెంట్ ప్రశ్నే అడిగాను. అది సపరేట్ క్వశ్చన్ ఎలా అవుతుంది? సమాధానం ఇప్పించండి. లేదా క్రొత్త మంత్రిగారు సమాధానం చెబుతారా? అధ్యక్షా! మంత్రిగారిని కాదు, మిమ్మల్ని, చైర్‌ను అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :— మీరు అలా యిన్సిస్ట్ చేయకండి.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా! పోషకాహార ప్రసక్తి ఈ ప్రశ్నలో వుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ మహమ్మద్ జానీ :— ఐ యాం వెరీ సారీ ఫర్ దిస్ సర్.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— ఆకుపచ్చ కార్డుల వారికే కాకుండా, ఇతర పేదలకు కూడా ఇచ్చే సౌకర్యం వుందని అంటున్నారు. రూ. 5 నుండి రూ. 10 వరకు వివిధ ఆసుపత్రులలో ఇచ్చే వివరాలు వారు చెప్పారు. వారు చెప్పిన రేట్లకు పోషకాహారం అనేది దొరుకుతుందా? బ్రేక్‌ఫాస్టులో, లంచ్‌లో డిన్నర్‌లో వారు ఇచ్చే మెనూ ఏమిటి? ఏఏ అంశాల మీద ఖర్చు పెడుతున్నారు? అది రోగులకు సరిపోతుందా, లేదా? వీటికి సమాధానం
ఉ॥ 9.20 అవసరం. రెండవది, వివిధ కమిటీలు ముఖ్యంగా హౌస్ కమిటీ రిపోర్టు ఇచ్చిన

తరువాత దానిని ఆలోచించి పరిశీలిస్తాము అన్నారు. రిపోర్టు వచ్చేటప్పటికి చాలాకాలం అవుతుంది. ప్రశ్న హవుస్‌లో వచ్చింది కాబట్టి రోగులకు పౌష్టిక ఆహారం అందించడానికి అడ్‌హాక్ బేసిస్‌గా ఈ ప్రభుత్వం నిధులను రెట్టింపు చేయడానికి తక్షణ నిర్ణయం తీసుకుంటుందా ?

డాక్టరు పి. సుబ్బయ్య :— డైట్, మెను విషయం రెండు రోజులలో హవుస్‌కి సబ్మిట్ చేయగలం.

శ్రీ పి. శ్రీరాములు :— మెను హవుస్‌కి సప్లయి చేస్తారా ?

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— నేను అడిగిన దానికి సమాధానం రాలేదు, అధ్యక్షా.

Mr. Speaker :— He said that he would give the report in two days.

డాక్టర్ పి సుబ్బయ్య :— ఆల్‌రెడీ చెప్పాను. ఛార్జీలు పెంచే విషయం హవుస్ కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— రిపోర్టు వచ్చే దానికి సమయం పడుతుంది కాబట్టి తాత్కాలికంగా పెంచుతారా ?

డాక్టర్ పి. సుబ్బయ్య :— రిపోర్టు త్వరగా ఇచ్చే దానికి వారు కూడా చర్యలు తీసుకుంటున్నారు.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథరెడ్డి (ఆలంపూర్) :— డైట్ ఛార్జీల విషయం ఒక్కొక్క హాస్పిటల్‌లో ఒక్కో రకం ఉందని చెప్పారు. ఈ డైట్ సప్లయి కేంటీన్స్‌కి అప్పగించడం వల్ల దీనిని వారు వ్యాపార దృష్టితో చేస్తున్నారు. రోగులకు అందరికీ యూనిఫామ్‌గా డైట్ ఇస్తున్నారు. కిడ్నీ ట్రబుల్, యూరిన్ ఇన్‌ఫెక్షన్ ఉన్న పేషంట్స్‌కి సాల్ట్ ఫ్రీఫుడ్ ఇవ్వాలి, కాని ఈ విధంగా ఇవ్వడం వల్ల వారు బేసిక్‌గా అనారోగ్యానికి గురవుతున్నారు. పూర్వపు పద్ధతిలా హాస్పటల్‌లో ఒక కిచన్ ఏర్పాటు చేసి సప్లయి చేసే పద్ధతికి తిరిగి మార్పు చేస్తారా ? సబ్-కమిటీ, హవుస్‌కమిటీ రిపోర్టులు ఇచ్చిన ప్రకారంగా రేట్స్ పెంచుతారా ?

డాక్టర్ పి. సుబ్బయ్య :— పూర్వపు పద్ధతి సరిగా లేదనే డైట్ సప్లయి కేంటిన్ వారికి పెట్టడం జరిగింది, దానిలో లోటుపాట్లు ఉంటే సభ్యులు చెప్పిన ప్రకారంగా సరిదిద్దడానికి చర్యలు తీసుకుంటాము. ఛార్జీలు పెంచే విషయం గురించి చెప్పాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :— ఈ డైట్ పూర్ క్వాలిటీది ఇస్తున్నారు. తాలూకా, జిల్లా హెడ్‌క్వార్టర్స్ హాస్పటల్స్‌లో కాంట్రాక్టర్స్‌కి డబ్బు రిలీజ్ చేయక పోవడం వల్ల వారు డైట్ సప్లయి చేయడం ఆపేశారు. లేకపోతే ఎందుకు ఆపేశారు ? డైట్ దొరకడం లేదన్న విషయం ప్రభుత్వానికి తెలుసా ? వీటికి మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

డాక్టర్ పి. సుబ్బయ్య :— ఎపాయింట్స్ విడుదల క్రమంగానే జరుగుతోంది. ఏదైనా స్పెసిఫిక్ గా వస్తే చర్య తీసుకుంటాము.

మిస్టర్ స్పీకర్ :— జానిగారు స్పెసిఫిక్‌గా అడిగారు. నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో అదనముగా ఫీజు ఎందుకు తీసుకుంటున్నారో చెప్పండి—తెలిస్తే చెప్పండి.

డాక్టర్ పి. సుబ్బయ్య :— గ్రీన్ కార్డ్ హోల్డర్స్ దగ్గర అదనంగా తీసుకోవడం లేదు.

శ్రీ వి. శ్రీరాములు :— గ్రీన్ కార్డు హోల్డర్స్ దగ్గర డబ్బు వసూలు చేస్తున్నారు. జనగాం తాలూకా చెర్యాల్ నుంచి వస్తే గ్రీన్ కార్డు హోల్డర్‌ను రూ. 7 వేలు కట్టాలని పంపించేశారు.

శ్రీ బి. వెంకటేశ్వర రావు (మధిర) :— ఈ హాస్పటల్స్‌లో రోగులకు ఇచ్చే మెను విషయం గురించి మంత్రిగారు మాటవేశారు. రు. 4, రు. 5 లకు పాలు, రొట్టె మాత్రమే వస్తున్నాయి. మెను వివరాలు మంత్రిగారు చెప్పలేదు. హవుస్ కమిటీలో నేను కూడా పాల్గొన్నాను. అక్కడ రోగులకు ఎండిపోయిన రొట్టె, నీళ్ల పాలు ఇస్తున్నారు. గౌరవ సభ్యులు ఇప్పుడు సూచించినట్లుగా ఈ హాస్పటల్స్‌కి సప్లయి చేసే దానిని కాంట్రాక్టర్స్‌కి ఇవ్వడం వల్ల వారి దోపిడీకి గురయి పేషంట్స్ బాధపడుతున్నారు. అది వాస్తవం. ఎవరయితే స్పెషల్ రూమ్‌లో ఉండి ఫీజు ఇస్తున్నారో వారి మాట ఎలా ఉన్నా మధ్య తరగతి వారికి, పేద వారికి ఈ రకమైన డైట్ ఇవ్వడం మంచిది కాదు.

Mr. Speaker :— He said that after two days he is going to give all the details. (turning to the Minister) you furnish all the details to the house.

Dr. P. Subbaiah :— I will submit definitely.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :— ఈ వేళ, రేపు హాస్పటల్స్‌లో డైట్ సప్లయి లేదా ?

## ప్రకాశం జిల్లాలో రెసిడెన్షియల్ పాఠశాలలకు, దోబీఘాట్లకు కేటాయించిన నిధులను వ్యయపరచకుండుట

5—

*11064—క్యూ—సర్వశ్రీ కె. ఆదెన్న (సంతనూతలపాడు), ఎస్. చంద్రమౌళి (చీరాల), శ్రీమతి కె. ప్రతిభాభారతి (ఎచ్చెర్ల) :— సాంఘిక సంక్షేమశాఖా మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రకాశం జిల్లాలో రెసిడెన్షియల్ పాఠశాలల, దోబీ ఘాట్ల మరియు సాంఘిక సంక్షేమ వసతి గృహాల నిమిత్తం విడుదల చేసిన నిధులను గత మూడు సంవత్సరాలుగా వ్యయపరచని విషయం వాస్తవమేనా ;

(ఆ) సాంఘిక సంక్షేమశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నిర్లక్ష్యము వలన సదరు పనులు పూర్తి చేయబడని విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, సదరు లోపానికి బాధ్యుడైన వ్యక్తిపై తీసుకొన్న చర్య యేమి మరియు నిధులను త్వరితగతిని ఖర్చు చేయుటకు తీసికొన్న చర్య ఏమి ?

సాంఘిక సంక్షేమశాఖా మంత్రి (శ్రీ జి. అప్పల సూర్యనారాయణ) :—

(అ) (1) నైవాసిక పాఠశాలలకు రూ. 125 లక్షలను ఇంతవరకూ విడుదల చేయగా రూ. 35 లక్షలను ఖర్చు చేయడమైనది.

(2) హాస్టల్ భవనాల నిర్మాణం, మరమ్మత్తుల కోసం రూ. 45 లక్షలను విడుదల చేయగా, రూ. 43.017 లక్షల మొత్తాన్ని ఖర్చు చేయటమైనది.

(3) దోభీఘాట్ల కోసం రూ. 15 లక్షలను విడుదల చేయగా రూ. 8.862 లక్షలను ఖర్చు చేయడమయినది.

(ఆ) లేదండీ. పనుల నిర్వహణలో జాప్యానికి కారణాలు;

(1) స్థలాలను ఆలస్యంగా అప్పగించడం.

(2) స్థలానికి అనుగుణంగా డిజైన్లలో మార్పు.

(ఇ) ఈ ప్రశ్నకు తావు లేదు.
పనులు జరుగుతూ వున్నాయి. అవి వివిధ దశలలో వున్నాయి.

శ్రీ కె. ఆదెన్న :— మంత్రిగారు సమాధానం చెపుతూ నిధులు ఖర్చు కాలేదని చెప్పారు. దీనికి స్థలాలు దొరకలేదని వారు కారణముగా చూపించారు. ప్రకాశం జిల్లాలో దీనిపై రు. 80 లక్షలకు పైగా మూడు సంవత్సరాల క్రితం రిలీజ్ చేసినా హాస్టల్ బిల్డింగ్స్, రెసిడెన్షియల్ స్కూల్స్, దోభీఘాట్లకు డబ్బు ఖర్చు పెట్టకుండా అలాగే ఉండిపోయింది. దీనిని ఎగ్జిక్యూటివ్ డైరక్టరు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ వారు వేరే వాటికి డైవర్ట్ చేయడం జరిగింది. దీని మీద మంత్రిగారిని ఎంక్వయిరీ చేయమనండి. రెసిడెన్షియల్ పాఠశాలలకు కోట్లాది రూపాయలు రిలీజ్ చేయడం జరుగుతోంది. ప్రకాశం జిల్లాకు సంబంధించి మంత్రిగారిని సమగ్రమైన విచారణ జరిపించమనండి. మేము రుజువు చేస్తాము. పత్రికలలో కూడా ప్రముఖంగా వచ్చింది. సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గారిని బదిలీ చేసి విచారణ జరిపించమనండి. రూ. 80 లక్షలు ఉంది. దానిని డైవర్ట్ చేసి వేరే వాటికి ఇవ్వడం జరుగుతోంది.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :— సభ్యులు కోరినట్లుగా ఖచ్చితముగా దర్యాప్తు చేయించి రెస్పాన్స్‌బిలిటీ ఫిక్స్ చేయడానికి సిద్ధముగా ఉన్నాము.

మిస్టర్ స్పీకర్ :— విచారణ మూడు రోజులలో జరిపించి హవుస్ ముగించే ముందు నాకు రిపోర్టు రావాలి.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :— కొద్దిగా టైమ్ ఎలా చేయండి.

మిస్టర్ స్పీకర్ :— దొంగతనాన్ని బయట పెట్టడానికి మూడు రోజుల కన్నా ఎక్కువ పట్టదు.

9-30 డా॥ ఎస్. చంద్రమౌళి :— అధ్యక్షా, రూ. 1 కోటి 35 లక్షలు విత్‌డ్రా చేసుకొని రూ. 30 లక్షలు మాత్రమే ఖర్చు చేశారు. రూ. 1 కోటి ల్యాప్స్ అయినవి. దానికి కారణం అక్కడ ఇ. డి. గా ఉన్న వ్యక్తే. అని మీద చాలా ఆరోపణలున్నాయి. అతడిని ట్రాన్స్‌ఫర్ చేశారు. దానికి కూడా పక్షపాత ధోరణి ఉందనే అభియోగం ఉంది. అతడి నేటివ్ ప్లేస్ అయిన గుంటూరుకే ట్రాన్స్‌ఫర్ చేశారు. అతడి అలక్ష్యం వలన, ఇతర యాక్టివిటీస్‌కు డైవర్టు చేయడం వల్ల నిధులు ఎస్. సి. హాస్టల్స్‌కు కానీ, రెసిడెన్షియల్ స్కూల్స్‌కి కానీ వినియోగించకపోవడం చాలా విచారకరం. ముఖ్యంగా ఆర్ అండ్ బి ఇంజనీర్స్‌ని వేసుకొంటే ఆలస్యం అవుతుందనే ఉద్దేశంతో, సోషల్ వెల్‌ఫేర్ ఇ. ఇ. లను వేయడం జరిగింది. వారు వచ్చిన తరువాత డిజైన్‌లో మార్పులు చేయాలనో, లేక స్థలం దొరకలేదనే నెపంతోనో జాప్యం చేయడం జరిగింది. వేటపాలెంలో స్థలం చూపినా కూడా ఇంత వరకూ హాస్టల్ నిర్మాణం చేయలేదు. ఇదంతా ఇ. డి. దుశ్చర్యల వలన జరిగింది. కనుక ఆయన మీద చర్య తీసుకోవాలి. అభియోగాలను విచారణ సంఘం రుజువు చేయాల్సిన అవసరం ఉంది. చాలా రకాల ఆరోపణలు ఆయన మీద ఉన్నాయి.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :— విచారణ చేసి, రెస్పాన్సిబిలిటిని ఫిక్స్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాము.

మిస్టర్ స్పీకర్ :— విచారణ చేసి ఈ సెషన్‌లోగా సమగ్రంగా రిపోర్టును సభకు ఇవ్వాలి.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— లోకల్‌గా గల డెప్యూటీ డైరెక్టరుతోనో లేక సోషల్ వెల్‌ఫేర్ జాయింట్ డైరెక్టరుతోనో కాకుండా డైరెక్టర్, సోషల్ వెల్‌ఫేర్‌తో కానీ ఎం. డి., ఎస్. సి. కార్పొరేషన్‌తో కాని ఎంక్వయిరీ చేయించాలి.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :— అట్లాగే చేయించడానికి సిద్ధంగా ఉన్నాము.

శ్రీ కె. ఆదెన్న :— ఎంక్వయిరీలో మాకు కూడా అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్ :— కంప్లెయింట్ చేసిన మెంబర్స్‌కి కూడా ఎంక్వయిరీ చేసే సమయంలో నోటీస్ పోవాలి.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :— తప్పకుండా.

శ్రీ ఎస్. ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట) :— రంగారెడ్డి జిల్లాలో దోభీఘాట్స్ శాంక్షన్ చేశారు. వాటిలో కొన్ని సగం నిర్మాణమై, కొన్ని పూర్తయి ఓపెనింగ్‌కు సిద్ధంగా ఉన్నాయి. ఎప్పుడు అడిగినా నిధులు లేవు అంటారు. మంత్రిగారు నిధులు శాంక్షన్ చేశామంటారు. ఆ డబ్బు ఎప్పుడు రిలీజ్ చేస్తారు? ఒక పంచవర్ష ప్రణాళికలో అయినా చేస్తారా? ఎప్పుడు ప్రారంభిస్తారు? గత ఒకటిన్నర సంవత్సరం నుంచి ఒక రూపాయి కూడా శాంక్షన్ చేయలేదు. అసెంబ్లీలో మాత్రం ఇన్ని కోట్లు శాంక్షన్ చేశాము, అన్ని కోట్లు శాంక్షన్ చేశాము అని చెబుతారు. ఒక్క దోభీఘాట్‌లో 50 ఫ్యామిలీల వరకూ బ్రతుకుతున్నారు. రూ. 50 వేలు ఒక్కొక్కదానికి రిలీజ్ చేయాలి. ఆ మొత్తం కూడా ఎందుకు శాంక్షన్ చేయలేకుండా ఉన్నారు? రంగారెడ్డి జిల్లాలో శాంక్షన్ అయి, అప్రూవ్ అయి రెడీగా ఉన్నవి, సగం నిర్మాణంలో ఉన్నవి ఉన్నాయి.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :— రంగారెడ్డి జిల్లాలో 18-5-1987 తేదీన రూ. 3.50 లక్షలు ఇచ్చాము. 3-8-1988 తేదీన రూ. 6.75 లక్షలు ఇచ్చాము.

శ్రీ ఎస్. ఇంద్రసేనా రెడ్డి :— 66 దోభిఘాట్స్‌కి జిల్లా కమిటీ శాంక్షన్ చేసింది. డబ్బు మాత్రం చేరలేదు. 66 దోభీఘాట్స్‌కి రూ. 30 లక్షలు శాంక్షన్ చేయాలి. అవసరమైన చోట ఇవ్వడం లేదు. అవసరం లేని చోట ఇస్తారు. రంగారెడ్డి జిల్లా వారు హైదరాబాదు సిటీకి వచ్చి బట్టలు ఉతుకుతారు.

మిస్టర్ స్పీకర్ :— వెరిఫై చేయండి.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :— రూ. 6 లక్షలకు పైగా రిలీజ్ చేశాము.

మిస్టర్ స్పీకర్ :— రిలీజ్ కాలేదని వారు చెబుతున్నారు. కాకపోతే వెంటనే రిలీజ్ చేసి, సభకు చెప్పండి.

శ్రీ పి. వెంకటపతి :—సాంఘిక సంక్షేమం వారు కొన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు అక్కడక్కడా నిర్మించారు. గుంటూరు జిల్లా, నందిగామ వద్ద నిర్మిస్తున్నారు. దాదాపుగా ప్రారంభించి సంవత్సరమయింది. రూ. 40 లక్షల ఖర్చుతో ప్రారంభమయిన భవనం, పూర్తయి సంవత్సరం అయింది. కావలసిన చిన్న చిన్న పనులు పూర్తిగా చేయలేక పోవడంతో 500 మంది బాలికలు గుంటూరు పట్టణంలో అద్దె భవనంలో కానీ ఇరుకు భవనంలో కానీ ఉండవలసి వస్తోంది. నాలుగు సంవత్సరాల జాప్యం ఎందుకు? చాలా సార్లు సభలో సూటిగా ప్రశ్న వేసినా, సమాధానం చెప్పకపోవడానికి కారణ మేమిటి? చిన్న చిన్న పనులు చేయడంలో నిర్లక్ష్యం చూపడంలో డిపార్టు మెంటుకి కానీ పని చేస్తున్న ఇంజనీర్స్‌కి కానీ అద్దె వారితో కానీ కాంట్రాక్టర్స్‌తో కాని సంబంధం ఉందా? లేకపోతే ఇంత సొమ్ము ఖర్చయిన తర్వాత వారికి వసతి ఏర్పాటు చేయడంలో జాప్యానికి కారణమేమిటి?

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :— వేరే ప్రశ్న వేయమనండి.

శ్రీ పి. వెంకటపతి :— వేరే ప్రశ్న కాదు. రెసిడెన్షియల్ కాలేజెస్ అని వచ్చినపుడు స్కూలు బిల్డింగ్స్‌కి సంబంధించే ఈ ప్రశ్న తప్పకుండా వస్తుంది. దానికి సమాధానం చెప్పడానికి తయారయి ఉంటారు. సమాధానం రాకుండా ఉండదు. రూ.30, 40 లక్షలు ఖర్చు చేసిన దానికి అనుబంధ ప్రశ్న వస్తుందని ఆశించాలి.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :— ఖచ్చితంగా వారికి సమాచారం ఇస్తాను. టేబుల్ మీద ఉంచుతాను.

శ్రీ పి. వెంకటపతి :— ఈ సమావేశంలోనే చెప్పమనండి.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :— తప్పకుండా, సమాచారం ఇస్తాను.

మిస్టర్ స్పీకర్ :— క్వశ్చన్ నెం. 6(*10956) వాయిదా వేయబడినది.

శ్రీ పి. వెంకటపతి :— చాలా ముఖ్యమైన ప్రశ్న. వరదల వల్ల విత్తనాలు లేక రైతాంగం పడుతున్న బాధలు ఈ ప్రశ్నలో చర్చకు వస్తాయి. ప్రశ్న వేసిన వారి ఆమోదంతో వాయిదా వేయండి.

మిస్టర్ స్పీకర్ :— పోస్ట్‌పోన్డ్. 8.9.89న పోస్ట్ చేయబడుతుంది.

## జనగామ పురపాలక సంఘంచే ఇంటి పన్ను హెచ్చింపు

7—

*11063-ఎక్స్ - సర్వశ్రీ వి. శ్రీరాములు, ఎం. నరసింహారెడ్డి (శ్యాంపేట), సిహెచ్. విద్యాసాగరరావు, ఎ. నరేంద్ర (హిమాయత్ నగర్) వి. జయపాల్ (వరకాల) :—పురపాలకశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) జనగామ పురపాలక సంఘము యిటీవల ఇంటిపన్ను హెచ్చించిన విషయం వాస్తవమేనా ;

(ఆ) పన్ను చెల్లింపుదారుల సంఘం ఈ విషయాన్ని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినారా ;

(ఇ) అయినచో, అందుపై తీసికొన్న చర్య ఏమి ?

మునిసిపల్ శాఖ మంత్రి (శ్రీ వి. రంగారావు) :—(అ) అవునండి

(ఆ) అవునండి.

(ఇ) కొంతమంది పన్ను చెల్లింపుదారులు దాఖలు చేసిన 6557/89 నెంబరు పిటిషనులో హైకోర్టు తీర్పు చెబుతూ పిటిషనర్స్ శాసనబద్ధమైన సహాయాన్ని కోరడానికి ఎటువంటి ప్రయత్నం చేయలేదు. కనుక పిటిషనర్స్

అప్పీలుకి కానీ రివిజన్‌కి కానీ దాఖలు చేసి ఉన్నట్లయితే దానిని పరిశీలించ డానికి ఎటువంటి అవరోధాలు ఉండదాదనే అభిప్రాయం వ్యక్తం చేసినందున 1965 ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘ చట్టంలో అనుబంధించిన శాసనబద్ధమైన సహాయం పొందడానికి చర్యలు తీసుకొనవలసిందిగా టాక్స్ పేయర్స్ అసోసియేషన్‌కి తెలియచేయడమైనది.

శ్రీ వి. శ్రీరాములు :— అధ్యక్షా! జనగాంలో చాలా ఆర్బిట్రరీగా టాక్స్‌లు వేయడం జరిగింది. రు. 100లు టాక్స్ ఉన్నటువంటి వ్యక్తికి 3 వేలు, 4 వేల రూపాయలు టాక్స్ వేసి, జనగాం మొత్తం టౌన్‌లో గత నాలుగు, మూడు నెలల నుంచీ టాక్స్ వసూలు కాకుండా, కరెంటు ఛార్జెస్ కూడా పే చేసే పరిస్థితి లేకుండా ఆఫీసర్సు చేస్తున్నారు. దాని గురించి అనేక సార్లు ఈ మంత్రిగారిని అసోసియేషన్ తరఫు నుంచీ, జనగాం ఎం. ఎల్. ఏ గారూ, నరసింహారెడ్డి గారూ, నేనూ అందరమూ కూడా రిప్రజెంట్ చేసాము. మంత్రిగారు యాక్టులో మార్పు చేస్తామని హామీ కూడా ఇచ్చారు. వాళ్లందరూ అసోసియేషన్ తరఫునుంచి రిప్రజెంట్ చేసినపుడు, ఇండివిడ్యుయల్‌గా అపీల్ చేయలేదు అనడం సమంజసం కాదు. వేలాదిమంది అపీల్ చేసారు. దీనికి ఏమయినా ఆర్బిట్రరీ పవర్స్ తగ్గించడానికి చట్టబద్ధమయిన చర్యలు తీసు కొంటారా? జనగాం ఇస్యూలో చట్టబద్ధమయిన చర్య తీసుకొని, వారితో మీరు సహకరించి ప్రభుత్వ పక్షాన సహకారం అందించి ఈ మునిసిపాలిటీ నడిచేట్లు చేస్తారా? ఉ. 9-40

శ్రీ వి. రంగారావు :— జనగాం లో 1974 సంవత్సరంలో మొట్ట మొదటగా పన్నులు విధించారు. ప్రతి 5 సంవత్సరాలకు విధించవలసిన పన్నులు, 12 సంవత్సరాల తరువాత 1986 లో మళ్లీ రివిజన్ చేసారు. అందు వల్ల కొంత ఎక్కువగా జరిగిన మాట వాస్తవం. అయితే భిన్నంగా లేదు. అయితే మునిసిపాలిటీ చట్టం ప్రకారం కొన్ని నిబంధన లున్నాయి. ఎప్పుడయితే డిమాండు నోటీసు ఇచ్చిన తరువాత వాళ్లు రివిజన్ పిటిషన్ పెట్టాలి. ఆ రివిజన్ పిటిషన్‌ను కమీషనర్ గారు విచారణ జరిపి తగ్గించడం గాని, తగ్గించకపోవడం కానీ చేస్తారు. దాని తరువాత వాళ్లు అపీల్ చేయాలి. ఈ ప్రకారం చేసినప్పుడు న్యాయం జరగకపోతే ప్రభుత్వం దగ్గరకు రావాలి. ఇవేమీ చేయకుండా వాళ్లు సరాసరి కౌన్సిల్‌లో మొత్తం రివిజన్‌ను రద్దు చేస్తూ తీర్మానం చేసి పంపించారు. పంపించిన తరువాత దానిని ప్రభుత్వంవారు న్యాయశాఖకు పంపించారు. న్యాయశాఖవారు దానిని పరిశీలించి తరువాత ఆ విధంగా చేయడానికి రైట్ లేదు, యాక్టులో కూడా అధికారం ఉన్నట్లు ఏమీ కనపడలేదు కాబట్టి పునరా లోచన చేసి న్యాయ సిద్ధాంత రీత్యా వాళ్లు అమలుజరుపుకొంటే బాగుంటుందని చెప్పారు. దాని తరువాత వాళ్లు హైకోర్టుకి వెళ్లారు. హైకోర్టువారు అయ్యా ముందు మీరు చేయవలసిన కార్యక్రమం చేయకుండా సరాసరి మా వద్దకి వచ్చారు, ఇది మంచి పద్ధతి కాదు ఇప్పటికయినా రివిజన్ పిటిషన్ పెట్టుకొని అపీల్ చేసుకొని న్యాయసమ్మతంగా ప్రారంభంచేయండి, ఆ విధంగా

చేయకపోతే మా సహకారం అందదు అని సలహా ఇచ్చారు. ఆ నోటీసు ప్రకారం మేము తెలియపరచాము. తెలియపరచి తిరిగి అపీల్ చేసుకోమని చెప్పాము. వారు వీటిని లెక్కచేయకుండా మొత్తం ఆపు చేయాలనీ, రద్దు చేయాలనీ ఉద్యమం చేస్తున్నారు తప్ప నిబంధన ప్రకారం, శాస్త్రి రీత్యా, చట్ట రీత్యా ఏమాత్రం కూడా రాలేదు. బాగా చదువుకొని, బాగా అనుభవం ఉన్న శ్రీరాములు గారు కూడా దీనికే వచ్చారు కానీ, సిద్ధాంతరీత్యా రావాలనే అభిప్రాయం వీరి నాయకత్వానికి కూడా కలగలేదు. అసలు జీత భత్యాలు లేవు, పనులే లేవు అని చెప్పి ఈ సమయంలో 12 సంవత్సరాల తరువాత కొంచెం రేట్లు పెంచ్చిన మాట వాస్తవమే కాని జనరల్‌గా రు॥ 10 ఉంటే ప్రతి 5 సంవత్సరాలకు రెవ్యూ చేసినట్లయితే సరిపోయేది. మూడు రెట్లకన్నా మించి లేదు. 3 × 5 = 15 సంవత్సరాల లెక్కలు చేసారు. ఏమయినప్పటికీ సరయిన మార్గంలో వ్యవహరించినట్లయితే సవ్యంగా ఉండేది. ఇక్కడ తిరిగి ఈ విషయాన్ని ఏ విధంగా చేయాలని గవర్నమెంటు ఆలోచనలో ఉంది. ఆ ఆలోచన ప్రకారం ఈ అసెంబ్లీ సమావేశాలలో బిల్లు తీసుకురాబోతున్నాము. చట్టరీత్యా వ్యవహరించాలి తప్ప డైరెక్టుగా చేయడానికి ఎవరికీ పవర్స్ లేవు.

## విశాఖపట్నం జిల్లా, పరవాడ సర్పంచ్‌చే నిధుల దుర్వినియోగము

8—

*11062-డి – సర్వశ్రీ పి. అప్పల నాయుడు (పరవాడ), కె. ఆదెన్న, బి. సి. గోవిందప్ప (కళ్యాణదుర్గ్) :—పంచాయతీ శాఖా మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పరవాడ గ్రామ పంచాయతీ సభ్యులు, గ్రామ సర్పంచ్ నిధుల, అధికార, దుర్వినియోగము చేసినట్లు ఫిర్యాదు చేసినారా:

(ఆ) అయినచో, ఈ విషయంలో తీసికొన్న చర్యయేమి?

పంచాయతీరాజ్ శాఖామంత్రి (శ్రీ ప.చంద్రశేఖర్) :— (అ) అవునండి

(ఆ) విశాఖపట్నం పంచాయతీ విభాగం కలెక్టరు ఈ విషయంలో విచారణ జరిపారు. పరవాడ గ్రామపంచాయతీ సర్పంచ్ చేసిన అవకతవకలకుగాను చట్టపు 50(1) విభాగం క్రింద 10.4.1989 తేదీ నుండి ఆయనను తొలగిస్తూ 7.3.1989 తేదీగల నెం. 3730/88/ఎ1 ప్రకటనలో కలెక్టర్ (పంచాయతీ విభాగం) ఉత్తరువులు జారీచేశారు. పై తొలగింపు ఉత్తర్వులవలన నష్టపోయిన సర్పంచ్ హైకోర్టులో నెం. 3579/89 రిట్ దరఖాస్తును దాఖలుచేశారు. పరవాడ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవి నుండి తనను తొలగిస్తూ కలెక్టరు ఇచ్చిన ఉత్తర్వులపై సర్పంచు దాఖలు చేయబోయే అప్పీలును పరిష్కరించ

వలసిందిగా హైకోర్టు 11.4.1989 తేదీగల తన ఉత్తర్వులో ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆ తరువాత సర్పంచ్ ప్రభుత్వానికి అప్పీలు చేసుకున్నారు. ప్రభుత్వం స్టే మంజూరు చేయలేదు. సర్పంచ్ మళ్లీ నెం.8166/89 నెంబరు రిట్‌దరఖాస్తును దాఖలు చేశారు. హైకోర్టు 10.7.1989 తేదీగల తన ఉత్తర్వులో ఆ రిట్ దరఖాస్తును పరిష్కరిస్తూ ఈ ఉత్తర్వులు అందిన తేదీనుండి ఆరువారాలలోగా అప్పీలు అర్జీని పరిష్కరించవలసిందిగా ప్రభుత్వాన్ని ఆదేశించింది. అంతే కాకుండా అప్పీలు పరిష్కారం పెండింగులో ఉండగా 7.3.1989 తేదీగల కలెక్టరు ఉత్తరువు అమలు నిలిపి ఉంచాలని ఆదేశించింది. అప్పీలు అర్జీ 15.9.1989 తేదీన ప్రభుత్వ సమక్షంలో విచారణకు వస్తుంది.

శ్రీ పి. అప్పలనాయుడు :— అధ్యక్షా ! రిమూవ్ చేయబడిన సర్పంచ్ అపీల్ ఉండగా కంటిన్యూ అవుతూ మరలా రికార్డ్సు ట్యాంపరింగ్ చేసినట్లుగా సభ్యులు ఫిర్యాదు చేయడం జరిగినదా ? లేదా ? ఆ ఫిర్యాదులో డి. ఆర్. ఓ విశాఖపట్నంవారిని జిల్లా కలెక్టరుగారు ఎంక్వయిరీ ఆఫీసర్‌గా వేసిన మాట వాస్తవమా ? అయినచో విశాఖపట్నం డి. ఆర్. ఓ. వారు చేసిన ఎంక్వయిరీలో సర్పంచ్‌గారు చేసిన అధికార దుర్వినియోగం, ట్యాంపరింగ్ ఆఫ్ రికార్డ్సు విషయం రుజువు అయినదా ? మరలా సర్పంచ్ స్టేలో కంటిన్యూ చేస్తూ ఇంకా అనేకమయిన అవకతవకలకు పాల్పడే అవకాశాలు జరుగుతున్నందున నోటిఫైడ్ గ్రామపంచాయతీ అయినందున, ప్రక్కన ఉన్న గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు ఎగ్జిక్యూటివ్ అధికారాలు ఒడలాయించే అవకాశం ఉన్నదా ? ఇంత అధికార దుర్వినియోగం జరిగింది.

శ్రీ పి. చంద్రశేఖర్ :— సర్పంచ్ హైకోర్టు ఆదేశాల ప్రకారం స్టే ద్వారా కంటిన్యూ అవుతున్నాడు. ఆయనపైన తిరిగి క్రొత్త అభియోగాలు వచ్చాయి. విచారణకు ఆదేశించడానికి మాకు ఇంకా ఎంక్వయిరీ రిపోర్టు రాలేదు. హైకోర్టు నుంచీ స్టే ఉన్నప్పుడు దానిని మనం తీసి వేయడానికి ఆస్కారం లేదు. కాబట్టి వేరే ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను ఇన్‌ఛార్జ్‌గా పెట్టడానికి అవకాశం లేదు.

మిస్టర్ స్పీకర్ :— స్పెసిఫిక్ ఎలిగేషన్ ఉంది. రికార్డ్సు ట్యాంపరింగ చేయడం జరిగింది. హైకోర్టు స్టే ఉండవచ్చు. కానీ హి కెనాట్ ట్యాంపర్ ది రికార్డ్సు.

శ్రీ పి. చంద్రశేఖర్ :— ఎక్జిక్యూటివ్ ఆఫీసర్‌ని ఇన్‌చార్జ్‌గా పెట్టడానికి వీలులేదు. ఫ్రెష్ ఎలిగేషన్స్‌పైన ఎంక్వయిరీ వేసాము. దానిపైన రిపోర్టు రావలసి ఉంది. ఆ రిపోర్టు వచ్చిన తరువాత చర్య తీసుకొంటాము.

మిస్టర్ స్పీకర్ :— అవసరం లేదు. You remove him and put another person. Definite allegations are there......

శ్రీ పి. చంద్రశేఖర్ :— అలా చేయడానికి వీలులేదు. స్టే లో కంటిన్యూ అవుతున్నాడు. రిపోర్టు వచ్చిన తరువాత చేస్తాము.

మిస్టర్ స్పీకర్ :— హైకోర్టు వాళ్లు చెప్పి ఉండవచ్చు. కానీ ఇంత దారుణం జరిగిన తరువాత అతనిని ప్రక్కన పెట్టి కావాలంటే అతనికి వేరే పోస్ట్ యివ్వండి.

శ్రీ పి. చంద్రశేఖర్ :— సర్పంచ్ పైన వారు చెబుతున్నారు. ఉద్యోగిపైన కాదు.

Mr. Speaker :—The E. O. Will have the custody of the records.

Sri P. Appalanaidu :— There is another case of tampering of records. ...

Mr. Speaker :—Let the Minister examine this and take action.

## మహబూబ్‌నగర్ జిల్లా నుండి కర్నాటక రాష్ట్రానికి బియ్యం దొంగ రవాణా

9—

*10943— సర్వశ్రీ ఎన్. జనార్ధన్ రెడ్డి (నాగర్-కర్నూలు), కె. ఎర్రన్నాయుడు, (హరిశ్చంద్రపురం), టి. సీతారాం (ఆముదాలవలస), బి. రాజయ్య (సాలూరు) :— పౌర సరఫరాల శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) మహబూబ్‌నగర్ జిల్లాలో, జాతీయ రహదారి నెం. 7 ప్రక్క గల పెబ్బేరు, మరి ఇతర పట్టణాల నుండి పొరుగు రాష్ట్రమైన కర్నాటకకు బియ్యం దొంగ రవాణా చేస్తున్న విషయం వాస్తవమేనా ;

(ఆ) షంషాబాద్ చెక్ పోస్టు వద్ద బిల్లులు మొదలగు వాటి తనిఖీ కొరకు లారీలు ఆపినపుడు వాటి నుండి 20 నుండి 30 బస్తాల బియ్యం దొంగ రవాణా చేస్తున్న విషయం కూడా వాస్తవమేనా ; అయినచో, దానిని అరికట్టుటకు తీసుకొన్న చర్యలేవి ?

పౌర సరఫరాల శాఖమంత్రి (శ్రీ జి. నారాయణప్ప) :— (అ) లేదండి.

(ఆ) లేదండి.

శ్రీ కె. ఎర్రన్నాయుడు :— అధ్యక్షా ! మంత్రిగారు లేదని చెబుతున్నారు. కానీ మేము పత్రికలలో చూసాము. మహబూబ్‌నగర్ జిల్లాలో విజిలెన్స్ అధికారులు కొంతమంది మీద దాడులు చేసి పట్టుకోవడం జరిగింది. ఆవివరాలు సభకు తెలియజేయగలరా? అసలు మహబూబ్‌నగర్ జిల్లాలో ఎన్ని చెక్‌పోస్టులున్నాయి ? రాష్ట్రంలో ఒక్క మహబూబ్‌నగర్ జిల్లాలోనే కాదు ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులు ప్రక్క రాష్ట్రాలతో సంబంధం ఉన్న వాటిలో కూడా దొంగ రవాణా పకడ్‌బందీగా జరుగుతోంది. రెండు రూపాయల కిలో బియ్యం

మన రాష్ట్రంలో పక్కాగా అమలు జరుగుతోంది కాబట్టి ఇతర రాష్ట్రాలకు దొంగ రవాణా చేయడానికి ఎక్కువ అవకాశం జరుగుతోంది. దీనిని అరికట్టడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటున్నది ?

శ్రీ జి. నారాయణప్ప (ఉరవకొండ) :— మహబూబ్‌నగర్ జిల్లాలో 10 చెక్‌పోస్టులున్నాయి. అందులో 1988 లో రెండు కేసులు పట్టుకొన్నారు. నలుగురిని అరెస్టు చేసారు. 8 లక్షల 75 వేల విలువగల ప్రాపర్టీని సీజ్ చేసారు. కొన్ని కేసులు కూడా నడుస్తున్నాయి. ఇంకా కొంతమంది జైలులో ఉన్నారు. ఆ కేసులు జాయింట్ కలెక్టరు గారు విచారిస్తున్నారు. 989 లో మహబూబ్‌నగర్ జిల్లాలో రెండు కేసులు పట్టుకొన్నారు. అందులో నలుగురిని అరెస్టు చేసారు. రు. 2,74,450లు విలువగల ప్రాపర్టీని అంటే వాహనాలుకాని, వస్తువులుగానీ జంతువులనుగానీ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం జరిగింది. మన రాష్ట్రంలో దొంగ రవాణా అరికట్టడానికి అంతర్ జిల్లా చెక్‌పోస్టులు 29 ఉన్నాయి. అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టులు 142 ఉన్నాయి. ఇవి పకడ్ బందీగా అక్కడ దొంగ రవాణా జరగకుండా చేయడానికి తగు చర్యలు తీసుకొంటున్నాయి. 1988 వ సంవత్సరంలో 119 కేసులను పట్టుకోవడం ఉ॥ 9-50 జరిగింది. అందులో 78 మందిని అరెస్ట్ చేసారు. 1 కోటి 89 లక్షల 976 రూపాయల విలువ గల ఆస్థిని సీజ్ చేశారు. ప్రభుత్వ స్వాధీనంలో వున్న కేసులను విచారణ జరిపి తరువాత 4 లక్షల 80 వేల 715 రూపాయల విలువగల ఆస్థిని స్వాధీనం చేసుకోవడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ :— మంత్రిగారి అభ్యర్థన మేరకు క్వశ్చన్ నెం. 10 (*11064) పోస్టుపోన్ చేయడం జరిగింది.

ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు ఇంతటితో ముగిసినవి.

## ప్రకటనలు

### (1) శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి శాసనసభా సభ్యత్వానికి రాజీనామా గురించి

Mr. Speaker :— I am to announce to the House that Sri Nallapareddy Sreenivasul Reddy, Member elected from the 127. Kovur Assembly Constituency has resigned his seat in the Assembly with effect from 9th April, 1989.

### (2) శ్రీ ఆర్, రాజగోపాలరెడ్డి శాసనసభాసభ్యత్వానికి రాజీనామా గురించి

Mr. Speaker :—I am also to announce that Sri R. Rajagopala Reddy, Member elected from the 153, Lakkireddipalli Assembly Constituency has resigned his seat in the Assembly with effect from 16th April, 1989.

I have accepted the above resignations.

## సంతాప ప్రతిపాదనలు

**1. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యుడు శ్రీ పి. గురుమూర్తి గారి మృతి పట్ల సంతాపము :**

మిస్టర్ స్పీకర్ :— "ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ పి. గురుమూర్తిగారి మరణం పట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు"

శ్రీ పి. గురుమూర్తి 1989వ సంవత్సరంలో సింగనమల నియోజక వర్గం నుంచి శాసన సభకు ఎన్నికయ్యారు. గుంతకల్లులోని ఆంధ్రప్రదేశ్ సహకార స్పిన్నింగ్ మిల్స్ ఛైర్మన్‌గా అయన పనిచేశారు. వారు గుండె పోటు వల్ల మరణించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాలు మవునం పాటిద్దాం.

(సభ్యులందరు రెండు నిమిషములు మౌనము పాటించిరి)

**2. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యుడు శ్రీ కొమ్మూరి అప్పడు దొరగారి మృతి పట్ల సంతాపము :**

మిస్టర్ స్పీకర్ :—"ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ కొమ్మూరి అప్పడు దొరగారి మరణం పట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు."

శ్రీ కొమ్మూరి అప్పడు దొరగారు నాలుగుసార్లు భోగాపురం నియోజక వర్గం నుండి శాసన సభ్యులుగా ఎన్నికయ్యారు. వారు ఒక సంవత్సరం కాలం మంత్రిగా ఉన్నారు. కొంత కాలంగా అస్వస్థులుగా వుంటూ ఇటీవలనే మరణించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషములు మవునం పాటిద్దాం.

(సభ్యులందరు రెండు నిమిషములు మౌనం పాటించిరి)

**3. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యుడు శ్రీ సి. రాజనరసింహ గారి మృతి పట్ల సంతాపము :**

మిస్టర్ స్పీకర్ :—"ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ సి. రాజ నరసింహగారి మరణం పట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలి బుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియ జేస్తున్నారు".

శ్రీ సి. రాజనరసింహగారు నాలుగు సార్లు సదాశివపేట, ఆందోల్ నియోజకవర్గం నుండి శాసన సభ్యులుగా ఎన్నికయ్యారు. వారు

కాసు బ్రహ్మానందరెడ్డిగారి మంత్రి వర్గంలో మంత్రిగా వున్నారు. వారు ఇటీవలనే గుండెపోటు వల్ల మరణించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషములు మౌనం పాటిద్దాం.

(సభ్యులందరు రెండు నిమిషములు మౌనం పాటించిరి)

4. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యుడు శ్రీ కొత్తపల్లి నరసయ్యగారి మృతి పట్ల సంతాపము :

మిస్టర్ స్పీకర్ :—"ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ కొత్తపల్లి నరసయ్యగారి మరణం పట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు."

శ్రీ కొత్తపల్లి నరసయ్యగారు మూడుసార్లు శాసన సభకు పాలకొండ, ఎచ్చెర్ల నియోజకవర్గాల నుండి ఎన్నికయ్యారు. వీరు 'క్విట్ ఇండియా' ఉద్యమంలో పాల్గొనినారు, వీరు కొంతకాలంగా అస్వస్థులుగా ఉంటూ ఇటీవలనే మరణించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషములు మౌనం పాటిద్దాం.

(సభ్యులందరు రెండు నిమిషములు మౌనం పాటించిరి.)

5. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యుడు శ్రీ టి. అమృతరావు గారి మృతి పట్ల సంతాపము :

మిస్టర్ స్పీకర్ :—"ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ టి. అమృతరావుగారి మరణం పట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తున్నారు."

శ్రీ టి. అమృతరావుగారు శాసన సభకు 1978వ సంవత్సరంలో తాడికొండ నియోజకవర్గం నుండి ఎన్నికయ్యారు. వారు గాంధీ మిషన్ వ్యవస్థాపకులు. గతంలో అనేకసార్లు నిరాహార దీక్షలు జరిపారు. వారు గత కొద్ది రోజులుగా మూత్రపిండాల వ్యాధితో బాధపడుతూ ఇటీవలనే మరణించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషములు మౌనం పాటిద్దాం.

(సభ్యులందరు రెండు నిమిషములు మౌనం పాటించిరి.)

6. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యుడు శ్రీ చోడి మల్లిఖార్జున గారి మృతి పట్ల సంతాపము :

మిస్టర్ స్పీకర్ :—"ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ చోడి మల్లిఖార్జునగారి మరణం పట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు".

శ్రీ చోడి మల్లిఖార్జునగారు రెండుసార్లు ఎల్లవరం నియోజకవర్గం నుండి శాసన సభ సభ్యుడుగా ఎన్నికయ్యారు. వారు ఇటీవలనే మరణించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషములు మౌనం పాటిద్దాం.

(సభ్యులందరు రెండు నిమిషములు మౌనం పాటించిరి.)

7. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యుడు శ్రీ జి. బుచ్చి అప్పారావుగారి మృతి పట్ల సంతాపము :

"ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ జి. బుచ్చి అప్పారావుగారి మరణం పట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు."

శ్రీ జి. బుచ్చి అప్పారావుగారు శాసన సభకు 1967వ సంవత్సరమున జమ్మి నియోజక వర్గం నుండి ఎన్నికయ్యారు. వారు "క్విట్ ఇండియా" ఉద్యమంలో పాల్గొనినారు. వారు కొంతకాలంగా అస్వస్థులుగా ఉంటూ ఇటీవలనే మరణించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషములు మౌనం పాటిద్దాం.

(సభ్యులందరు రెండు నిమిషములు మౌనం పాటించిరి.)

8. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యుడు శ్రీ హెచ్. రామలింగా రెడ్డిగారి మృతి పట్ల సంతాపము :

మిస్టర్ స్పీకర్ :— "ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ హెచ్. రామలింగారెడ్డిగారి మరణం పట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు."

శ్రీ హెచ్. రామలింగారెడ్డిగారు అల్లూరు నియోజకవర్గం నుండి 1952వ సంవత్సరములో ఆంధ్ర అసెంబ్లీకి ఎన్నికయ్యారు. వారు 1964 నుండి 1970 వరకు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషన్ ఛైర్మన్‌గా పని చేశారు. వారు ఇటీవలనే మరణించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషములు మౌనం పాటిద్దాం.

(సభ్యులందరు రెండు నిమిషములు మౌనం పాటించిరి.)

మిస్టర్ స్పీకర్ :— సభ తిరిగి రేపు ఉదయం 8-30 గంటలకు సమావేశమగుటకుగాను వాయిదా వేస్తున్నాను.

(సభ తిరిగి గురువారము,7 సెప్టెంబరు, 1989 ఉదయము 8-30లకు సమావేశమగుటకుగాను ఈ రోజు ఉదయము 9-58 నిమిషములకు వాయిదా పడినది.)

—o—